# గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్
# జనరల్ స్టడీస్
## Held on: 28-03-2004

1. ప్రపంచపు మొట్టమొదటి ఉదజని ఇంధనచోదక సెల్ కారు డిసెంబరు 27,2003 సిడ్నీ చేరింది. ఈ కారుకు సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలలో వాస్తవమైనవి ఏవి?
a) టోక్యోలోని తామాగావా విశ్వవిద్యాలయ విద్యార్థులు దీనిని రూపొందించి, నిర్మించి, నడిపారు.
b) బైబిల్‌లో జల, సూర్య దేవతల పేర్లే దీని పేరుకు మూలం.
c) దీని పేరు ఇసాక్ మోసెస్.
d) ఇది ప్రపంచంలోనే ప్రప్రథమంగా 4084 కి.మీ 9రోజులలోపే ఖండాంతర ప్రయాణం గావించింది.
e) దీని పేరు అపోలాండైన్
f) దీనిని టోకుగావా విశ్వవిద్యాలయ విద్యార్థులు రూపొందించి నిర్మిస్తే, పెర్త్ విశ్వవిద్యాలయ విద్యార్థులు నడిపారు.
1) a,d, e 2) a, b, f
3) c,d, f 4) b,c, d

2. ఒకే పట్టణంలో 14 డిసెంబర్, 2003న మొదటి సారి, 25 డిసెంబర్ 2003న రెండవసారి తనపై జరిగిన బాంబు దాడులను తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డాడు పాకిస్తాన్ అధ్యక్షుడు పర్వేజ్ ముషరఫ్. ఈ దాడులు ఏ పట్టణంలో జరిగాయి?
1) కరాచీ 2) రావల్పిండి
3) ఇస్లామాబాద్ 4) లాహోర్

3. డిసెంబర్ 19,2003 న యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గురు గ్రహ ఉపరితల పరిశోధన కొరకు బీగిల్-2 విజయవంతంగా ప్రయోగించబడింది. బిగిల్-2 ను తయారు చేసింది ఎవరు?
1) బ్రిటన్ 2) ఫ్రాన్స్
3) స్వీడన్ 4) నార్వే

4. ఆసియాలోనే అత్యధిక కాలం రాజ్యాధినేతగా వెలుగొందిన మామూన్ అబ్దుల్ గయూమ్ నవంబర్ 11,2003న 5 సంవత్సరాల కాల పరిమితితో మాల్దీవుల అధ్యక్షునిగా పదవి బాధ్యత చేపట్టాడు. గతంలో ఆయన ఎన్నిమార్లు మాల్దీవుల అధ్యక్షునిగా పని చేశాడు?
1) మూడు సార్లు 2) నాలుగు సార్లు
3) ఐదుసార్లు 4) ఆరుసార్లు

5. భారత రాజ్యాంగం 8 వ షెడ్యూల్ లో చేర్చేందుకు ఈ మధ్య ప్రతిపాదించబడిన భాషలలో లేనిది ఈ క్రింది వానిలో ఏది?
1) బోడో 2) సంతాలి
3) డోగ్రి 4) భోజ్‌పురి

6వ ప్రశ్న నుండి 9 వ ప్రశ్నల వరకు సూచనలు. ఈ క్రింది సమాచారమును చదివి ప్రశ్నలకు జవాబులు కనుగొనుము :
BPL టెలివిజన్ సెట్‌తో వచ్చిన కొత్త రిమోటుకు కొన్ని అసాధారణ లక్షనాలు ఉన్నాయి. T+2 బటన్ నొక్కితే ఇప్పుడు నడుస్తున్న చానెల్‌కు రెండు చానెళ్ళు ముందుకు వెళుతుంది (అంటే 1వ చానెల్ నుండి 3వ చానెల్‌కు), PP బటన్ నొక్కితే ప్రస్తుతం నడుస్తున్న చానెల్‌కన్నా ముందున్న చానెల్‌కు తిరిగి వెళుతుంది. PR బటన్ నొక్కితే ప్రస్తుతం నడుస్తున్న చానెల్‌కు ముందున్న చానెల్‌కు వెళుతుంది. చివరిదే అయినా ప్రధాన్యతా లోపం లేని MAG బటన్ మిమ్మల్ని వెంటనే మీకు అత్యంత ప్రీతి పాత్రమైన చానెల్‌కు తీసుకెళుతుంది. అమిత్‌స్టార్ ప్లస్ (చానెల్17) ను తన మ్యాజిక్ (ప్రీతిపాత్రమైన) చానెల్ గా చేసుకున్నాడు.
(ప్రశ్నలలో లభించే సమాచారాన్ని కూడా సమాధానాల కొరకు వినియోగించండి.)

6. స్టార్ ప్లస్ నడుస్తుండగా అతను జీ చానెల్‌కు రావటానికి వరుసగా T+2, PR, PR, PP నొక్కితే వచ్చే జీ చానెల్ సంఖ్య ఏది?
1) 19 2) 23
3) 25 4) 29

7. ఒక వేళ ప్రస్తుతం నడుస్తున్నది జీ చానెల్ అయితే, అమిత్ వరుసగా T+2, PR, PP, T+2 బటన్లు నొక్కితే ఏ నంబరు చానెల్ వస్తుంది?
1) 27 2) 25
3) 29 4) 31

8. ఒక వేళ ప్రస్తుతం నడుస్తున్న చానెల్ స్టార్ ప్లస్ అయినట్లయితే, అతను వరుసగా ఏఏ బటన్లు నొక్కితే 25వ నెంబరు చానెల్‌ను చూడవచ్చు?
1) T+2, PR, T+2 2) PR, PP
3) T+2, T+2, PR 4) పై వేవీ కావు

9. ఒక వేళ స్టార్ స్పోర్ట్స్ చానెల్ సంఖ్య 30 అయినట్లయితే, జీ చానెల్‌కు స్టార్ స్పోర్ట్ కు మధ్య ఎన్ని చానెళ్ళున్నాయి?
1) 5 2) 6
3) 7 4) పైవేవీ కావు

10. ఒకానొక నిర్దిష్టమైన రహస్య భాషలో EMPHASIS అనే మాటను NDIOBRJR గా రాస్తే, అదే బాషలో CREATURE అనే మాటను ఎలా రాస్తారు?

1) SBBDUTSD 2) QBBDTUSD

3) DSDBSTSP 4) SBDBUTDS

11,12 ప్రశ్నలకు సూచనలు.క్రింది సమాచారాన్ని చదివి సమాధానాలు కనుక్కోండి :

మిస్ లిల్లీ వద్ద నాలుగు పర్సులున్నాయి. ఒక పర్సులో ఆమె ఐదు రూపాయల నోట్లు పెట్టింది; రెండవ పర్సులో పది రూపాయల నోట్లు పెట్టింది; మూడవ పర్సులో ఇరవయి రూపాయల నోట్లు పెట్టింది; ఇక, నాల్గవ పర్సులో యాభై రూపాయల నోట్లు ఉంచింది. ఆమె దగ్గర ఉన్న మొత్తం నోట్ల సంఖ్య 78. డబ్బు మొత్తం విలువ 1500 రూపాయలు.

11. ఒక వేళ ఇరవై రూపాయల నోట్లు పది రూపాయల నోట్ల కన్నా 6 తక్కువగానూ, ఐదు రూపాయల నోట్లు యాభై రూపాయల నోట్ల కన్నా నాలుగు ఎక్కువగానూ ఉంటే, ఆమె దగ్గర ఐదు రూపాయల నోట్లు ఎన్ని ఉన్నట్టు?

1) 12 2) 32

3) 25 4) 20

12. ఒకవేళ అత్యధికంగా ఉన్న దానినుండి ప్రారంభించి, దానిని నుండి ఒక నోటు తీసుకొని, రెండవ దాని నుండి దానికి రెట్టింపు, మూడవదాని నుండి రెండవదానికి రెట్టింపు అలా చేస్తూ పోతే, ఆమె ఎంత డబ్బు బయటకు తీసినట్టు?

1) 170 రూపాయలు 2) 185 రూపాయలు

3) 210 రూపాయలు 4) 310 రూపాయలు

13 వ ప్రశ్ననుండి 17వ ప్రశ్న వరకు సూచనలు .

ప్రశ్నలన్నీ ఈ క్రింద పేర్కొనబడిన చిహ్నాల, అక్షరాల, సంఖ్యలతో కూడిన వరస క్రమం పై ఆధారపడి ఉన్నాయి.

ΔNZ5R☐E6H9☐7KDΔG☐2PQ ΔM3T☐CR

13. పై వరసలో ఒక చిహ్నాన్ని ముందు, ఒక సంఖ్యను తరువాత కలిగివున్న అక్షరాలు ఎన్ని ఉన్నాయి?

1) 1 2) 2

3) 3 4) 4

14. ఒక వేళ పై వరస క్రమంలో గల అక్షరాలన్నింటినీ ఇంగ్లీషు అక్షర క్రమంలో రాస్తే ఎన్ని అక్షరాలు ఇంగ్లీషు అక్షర క్రమంలో తమకు గల చోటునే నిలిచి వుంటాయి?

1) 2 2) 3

3) 4 4) 5

15. అక్షరాలను గాని, సంఖ్యలను గాని ఇరువైపులా కలిగి వున్న చిహ్నాలు ఎన్ని ఉన్నాయి?

1) 5 2) 4

3) 3 4) 2

16. భిన్నమైనదేదో గుర్తించండి :

1) 4Z5 2) ☐EH

3) ☐7K 4) ΔMT

17. ఈ క్రింది వానిలో మిగిలిన మూడింటి కన్నా భిన్నమైనదేది?

1) C8T3 2) ☐ER5

3) G☐DK 4) ☐7H6

18. సమిష్టి గుణాలు కలిగి లేని జంట సంఖ్యలు ఈ క్రింది వానిలో ఏవి?

1) 34-43 2) 62-71

3) 55-62 4) 83-92

19. ఒక వేళ 8×9=2724, 4×2=612 మరియు 7×3=921 అయినట్లయితే, 6×8=?

1) 1224 2) 2418

3) 1824 4) 1215

20. ఒక పట్టణం జనాభా 1944 లో 20,000 ఉంది. 1944-1954 దశకంలో 10 శాతం జనాభా తగ్గింది. కాని 1954-1964 దశకంలో 20 శాతం పెరిగింది. 1964 లో జనాభా ఎంత ఉండి ఉండాలి?

1) 24,600 2) 22,000

3) 20,800 4) 21,600

21. ఒక కుటుంబంలో అమ్మమ్మ, నాన్న, అమ్మ, నలుగురు కొడుకులు మరియు వారి భార్యలు, ఒకొక్క కొడుక్కి ఒక కొడుకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆ కుటుంబంలో ఉన్న స్త్రీల సంఖ్య ఎంత?

1) 14 2) 16

3) 12 4) 24

22. HEARTLESSఅనే మాటను అక్షరాల వరసను మార్చకుండా, ఒకొక్క అక్షరాన్ని ఒక్కసారి మాత్రమే ఉపయోగించి ఎన్ని స్పష్టమైన పదములుగా విభజించవచ్చును?

1) 2 2) 3

3) 4 4) 5

23. తప్పిపోయిన సంఖ్యను కనుక్కోండి.




1) 64 2) 16

3) 512 4) 24

24. ఈ క్రింది చిత్రంలో ఎన్ని త్రికోణములు ఉన్నాయి?



1) 48 2) 44

3) 40 4) 36

25. A, B, C, D, E, F అనే ఆరు నాటికలను ప్రదర్శించవలసి వుంది. సోమవారం నుంచి శనివారం వరకూ ఒక్కొక రోజు ఒక్కొక నాటిక చొప్పున. ఈ నాటికలను ప్రదర్శించే పద్ధతి ఈ క్రింది విధంగా ఉండాలి:

i) Aఅనే నాటిక Eకన్నా ఒక రోజు ముందే ప్రదర్శించాలి.

ii) Cఅనే నాటికను మంగళవారం ప్రదర్శించ కూడదు.

iii) Fఅనే నాటిక ప్రదర్శించిన మర్నాడు మాత్రమేB ని ప్రదర్శించాలి.

iv) D ని శుక్రవారం నాడు మాత్రమే ప్రదర్శించాలి. అంతే కాదు. దీనికి ముందు రోజున B ని ప్రదర్శించి ఉండరాదు.

v) E ని ఎట్టి పరిస్థితుల్లోనూ షెడ్యూల్లోని చివరి రోజున ప్రదర్శించ రాదు. B ప్రదర్శించిన తర్వాత వెంటనే ఏ నాటిక ప్రదర్శించబడుతుందో ఇప్పుడు చెప్పండి.

1) C 2) D
3) E 4)A

26. ఒక నాణెం గాలిలోకి నాలుగు సార్లు టాస్ చేస్తే, తల (H)తోక (T) పడిన పద్ధతి క్రింది వాటిలో ఒకటి:

a) HTTH b) T T T T
c) HHHH d) HHTH

పై దానిపై ఆధారపడి నాణేన్ని ఐదోసారి టాస్ చేస్తే ಃపడే అవకాశం ఎంతవరకు ఉంది?

1) 100% 2) 50%
3) 25% 4) 0%

27. ఒక నిమిషంలో 3/7 వంతు బక్కెట్టు నిండింది. బక్కెట్టులో మిగతా భాగం నిండటానికి ఎంత టైం పడుతుంది?

1) 7/3 నిముషాలు 2) 21 నిముషాలు
3) 4/3 నిముషాలు 4) 2 నిముషాలు

28. ఒక బాలుడు 1978 ఆగస్టు 18వ తేదీన జన్మించాడు. ఆ రోజు మంగళవారం. 1986 లో వాడి పుట్టినరోజు ఏ వారమవుతుంది?

1) సోమవారం 2) గురువారం
3) శనివారం 4) పైవేవీ కావు

29. ఒక వేళ శుక్రుడు అంగారకుని కన్న కాంతివంతమైతే, అంగారకుడు బృహస్పతికన్నా కాంతివంతుడు కానట్లైతే, బృహస్పతి శుక్రునికన్నా కాంతివంతుడైనా ప్లూటో కన్నా కాంతి హీనుడైతే అందరికన్నా కాంతి వంతుడు ఎవరు?

1) బృహస్పతి 2) అంగారకుడు
3) శుక్రుడు 4) ప్లూటో

30. ఒక వేళ X= -3అయినట్లైతే, $X^3$-3$X^2$-2X-1దేనికి సమానము?

1) −1 2) 5
3) 10 4) −15

31. ఈ క్రింది వానిలో అత్యంత లోతైన సరస్సు ఏది?

1) బైకాల్ 2) మానసరోవరం
3) సుపీరియర్ 4) విక్టోరియా

32. అత్యధిక జనాభా వృద్ధి రేటు (4.97), అత్యల్ప జనాభా వృద్ధి రేటు (0.90)ను 1991–2001 దశకంలో నమోదు చేసుకున్న రాష్ట్రాలు ఈ క్రింది వానిలో వరుసగా ఏవి?

1) తమిళనాడు మరియు నాగాలాండ్
2) నాగాలాండ్ మరియు మణిపూర్
3) కేరళ మరియు నాగాలాండ్
4) నాగాలాండ్ మరియు కేరళ

33. ఈ క్రింది వానిలో తప్పుగా జతపర్చబడినది ఏది

1) బుష్మెన్ – ఆస్ట్రేలియా
2) గౌచో – అర్జెంటీనా
3) మావోరిస్ – న్యూజీలాండ్
4) జాంబోస్ – దక్షిణ ఆఫ్రికా

34. భిన్నమైనదేదో కనుక్కోండి :

1) ఝూమ్ 2) బేవార్
3) మాషా 4) బేరా

35. మిరియాలు పండని దేశం ఈ క్రింది వానిలో ఏది?

1) మలేషియా 2) సింగపూర్
3) భారతదేశం 4) ఇండోనేషియా

36. ఇరాక్ పూర్వనామము ఏమిటి?

1) మెసపటోమియా 2) పర్షియా
3) తుర్కమెనిస్తాన్ 4) అలెగ్జాండ్రియా

37. ఎవరెస్ట్ పర్వతం నెలకొని ఉన్నది

1) మధ్య హిమాలయాలలో 2) బాహ్య హిమాలయాలలో
3) కేంద్ర హిమాలయాలలో 4) చిన్న హిమాలయాలలో

38. నర్మదకు ఉపనది కానిది ఈ క్రింది వానిలో ఏది?

1) దూధి 2) పూర్ణ
3) బంజార్ 4) హిరణ్

39. షోలాపూర్, హైదరాబాదుల గుండా విజయవాడ, పుణెల మధ్య విస్తరించిన జాతీయ రహదారి ఈ క్రింది వానిలో ఏది?

1) జాతీయ రహదారి 6 2) జాతీయ రహదారి 7
3) జాతీయ రహదారి 8 4) జాతీయ రహదారి 9

40. భారత దేశంలో గల మొత్తం అంతర్జాతీయ విమానాశ్రయాలెన్ని?

1) 16 2) 14
3) 18 4) 12

41. కుకి తెగ నివసించని రాష్ట్రం భారత దేశంలో ఏది?

1) మణిపూర్ 2) అస్సాం
3) నాగాలాండ్ 4) అరుణాచల్ ప్రదేశ్

42. ఎండా కాలంలో సూర్యరశ్మిని అతి ఎక్కువ కాలం అనుభవించే నగరం ఏది?

1) ముంబాయి 2) శ్రీనగర్
3) చెన్నై 4) కోల్కత

43. 49 వ అక్షాంశ రేఖ ఏఏ దేశాలను వేరుపరుస్తున్నది?

1) ఫ్రాన్స్ మరియు జర్మనీ
2) అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు మెక్సికో
3) అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు కెనడా
4) సోవియట్ రష్యా మరియు చైనా

44. భారత దేశం దేనిని ఉత్పత్తి చేయటంలో అగ్రగామి?

1) మాంసం 2) పందిమాంసం
3) వెన్న మరియు నెయ్యి 4) జున్ను

45. వైశాల్యంలో అనంతపురం జిల్లా తర్వాత రెండవ పెద్ద జిల్లా ఆంధ్రప్రదేశ్లో ఏది?

1) కృష్ణా 2) గుంటూరు
3) మహబూబ్నగర్ 4) ప్రకాశం

46. ఈ క్రింది వానిలో తప్పుగా జతపర్చబడినది ఏది?

1) నేషనల్ ప్లానింగ్ – భారత జాతీయ కమిటికాంగ్రెస్
2) పీపుల్స్ ప్లాన్ – యమ్.ఎన్.రాయ్

3) గాంధియన్ ప్లాన్ - శ్రీమన్నారాయణ

4) బాంబే ప్లాన్ - రాజాజీ

47. 'బ్యాంక్ రేట్' అంటే ఏమిటి?

1) వ్యాపార బ్యాంకులు అప్పులపై పుచ్చుకునే వడ్డీరేటు

2) వ్యాపార బ్యాంకులు డిపాజిట్లు ఉంచుకునే వడ్డీరేట్లు

3) రిజర్వ్ బ్యాంకు వ్యాపార బ్యాంకులకు అప్పులిచ్చే వడ్డీ రేటు

4) పైవేవీ కావు

48. పదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రాలలో ప్రణాళికా వ్యయం కొరకు ఆర్థిక వనరుల్ని ఇచ్చేందుకు రాష్ట్రాలను A, B, C మరియు ఈ అనే గ్రూపులుగా విభజించారు. ఆంధ్రప్రదేశ్ వీటిలో ఏ గ్రూపులో చేర్చబడింది?

1) A　2) B

3) C　4) D

49. 1991-2001 దశకంలో ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ-పురుషుల దామాషా ఎంత?

1) 983　2) 933

3) 960　4) 978

50. ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ICICI) దేశంలో 1955 లో స్థాపించబడిన రెండవ అఖిల భారత ప్రత్యేక పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ. మొదటి వ్యవస్థ ఏది?

1) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (IDBI)

2) స్మాల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SIDBI)

3) ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(IFCI)

4) నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (NSIC)

51. 2002-2003 సం.లో భారత దేశపు ఎగుమతుల్లో రత్నాలు, నగలు అత్యధిక భాగంగా ఉన్నాయి. వీటి తర్వాత రెండవ స్థానంలో ఉన్న ఎగుమతులు ఏవి?

1) ఇంజనీరింగ్ వస్తువులు

2) రసాయనాలు, తత్సంబంధిత ఉత్పత్తులు

3) రెడిమేడ్ వస్త్రాలు

4) క్రూడ్ ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తులు

52. డిసెంబర్ 19,2003 నాటికి భారత దేశపు విదేశీ మారకం నిల్వలు చరిత్రాత్మకంగా అత్యధిక స్థాయిని చేరి 110.48 బిలియన్ల వద్ద నిలిచింది. 1991 సంవత్సరం ప్రథమార్థంలో భారత దేశపు విదేశీ మారక ద్రవ్యం ఎంత ఉండింది?

1) 40 బిలియన్ డాలర్లు　2) 12 బిలియన్ డాలర్లు

3) 8.4 బిలియన్ డాలర్లు　4) 1.2 బిలియన్ డాలర్లు

53. ప్రపంచ జలాభివృద్ధి నివేదికననుసరించి మొత్తం 122 దేశాలలో నీటి క్వాలిటీకి సంబంధించి భారతదేశం స్థానమెంత?

1) 74　2) 120

3) 96　4) 14

54. ఈ క్రింది రాష్ట్రాలలో ఏ రాష్ట్రం గౌహతీ హైకోర్టు న్యాయాధికార పరిధిలోకి రాదు?

1) అస్సాం　2) త్రిపుర

3) మణిపూర్　4) సిక్కిం

55. భారత రాజ్యాంగాన్ని అనుసరించి, కేంద్ర మంత్రి మండలిలో

1) మంత్రులందరూ సమానులే

2) మిగిలిన మంత్రుల కంటే కాబినెట్ మంత్రులు ఉన్నతులు

3) డిప్యూటీ మంత్రులు స్టేట్ మంత్రుల కన్నా ఉన్నతులు కానీ కాబినెట్ మంత్రుల కన్నా హోదాలో చిన్నవారు

4) ఏ పోర్ట్‌ఫోలియో లేని మంత్రి హోదాలో అందరికన్నా క్రింది స్థానంలో ఉండును.

56. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ఎన్నిమార్లు ప్రకటించబడింది?

1) నాలుగుసార్లు　2) ఐదుసార్లు

3) మూడు సార్లు　4) రెండు సార్లు

57. నామినేట్ చేయబడిన ఇద్దరు ఆంగ్లో-ఇండియన్ సభ్యులతో కలిపి ప్రస్తుతం లోకసభ సభ్యుల సంఖ్య ఎంత?

1) 542　2) 543

3) 544　4) 545

58. సుప్రీం కోర్టుకు వచ్చిన ప్రసిద్ధిగాంచిన ఈ క్రింది వ్యాజ్యాలలో ఆస్తి హక్కుతో సంబంధం లేని వ్యాజ్యం ఏది?

1) ఎ.కె. గోపాలన్ VS కేరళ రాష్ట్రం

2) గోలక్‌నాథ్‌కేసు

3) కేశవానంద భారతి కేసు

4) మినర్వా మిల్స్ కేసు

59. శాసన మండలి లేని రాష్ట్రం ఈ క్రింది వానిలో ఏది?

1) మహారాష్ట్ర　2) రాజస్థాన్

3) కర్నాటక　4) కేరళ

60. ఒక వేళ రాష్ట్రపతి తన పదవికి రాజీనామా చేయాలనుకుంటే తాను రాజీనామా పత్రాన్ని ఎవరికి సమర్పించాలి?

1) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి

2) ప్రధాన మంత్రి

3) ఉపరాష్ట్రపతి

4) లోక్ సభ స్పీకరు

61. భారత దేశంలో బానిస వంశాన్ని స్థాపించిన కుతుబుద్దీన్ ఐబక్ మొదట ఎవరి వద్ద బానిసగా ఉన్నాడంటే

1) మహమ్మద్ ఘజనీ　2) షమ్సుద్దీన్ ఇల్తుమిష్

3) మోహమ్మద్ ఘోరీ　4) ఘియాజుద్దీన్ బాల్బన్

62. చరిత్రాత్మకమైన ఉత్తరమేరూరు శాసనాన్ననుసరించి దక్షిణ భారత దేశంలో ఎవరి కాలంలో గ్రామీణ ప్రభుత్వాలు వర్ధిల్లినాయి?

1) పాండ్యులు　2) పల్లవులు

3) చేరులు　4) చోరులు

63. శిక్కు మతం లోంచి 1851లో ఆవిర్భవించిన రాధాస్వామి సత్సంగ్ స్థాపకుడెవరు?

1) దయాల్ దాస్　2) శివ దయాల్ ఖత్రి

3) రామ్‌తనూ లాహిరి　4) బాబా బాలక్ సింగ్

64. 1799 నాల్గవ ఆంగ్లో-మైసూర్ యుద్ధంలో టిప్పు సుల్తానును ఓడించి మైసూరును ఆక్రమించిన గవర్నర్ జనరల్

1) వారన్ హేస్టింగ్స్ 2) లార్డ్ కారన్‌వాలీస్
3) లార్డ్ వెల్లస్లీ 4) మార్క్విజ్ ఆఫ్ హేస్టింగ్స్

65. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ప్రచురించబడిన ఈ క్రింది వార్తాపత్రికలలో దేశీయ భాషలో ప్రచురించబడిన పత్రిక ఏది?
1) కేసరి 2) మరాతా
3) బెంగాలీ 4) ఆనంద బజార్ పత్రిక

66. భిన్నమైనదేదో కనుక్కోండి :
1) విల్సన్ కాలేజ్, బొంబే
2) క్రిస్టియన్ కాలేజ్, మద్రాస్
3) నోబుల్ కాలేజ్, మచిలీపట్నం
4) మేయో కాలేజ్, అజ్మీర్

67. 19వ శతాబ్దంలో క్రైస్తవ మిషనరీల ప్రభావంనుండి హిందూ మతాన్ని రక్షించేందుకు 'బ్రాహ్మణ్ సేవాది' అనే బ్రాహ్మణ్య పత్రికను ప్రారంభించిన చరిత్ర ప్రసిద్ధుడైన జాతీయ నాయకుడు ఈక్రింది వారిలో ఎవరు?
1) రాజా రామమోహన్ రాయ్
2) బంకిం చంద్ర చటర్జీ
3) దేవేంద్రనాథ్ ఠాగోర్
4) వివేకానంద

68. కాంగ్రెస్ ఆవిర్భావానికి పూర్వమే 1876 లోనే యస్. యన్. బెనర్జీ మరియు ఆనంద మోహన్‌బోస్‌లు స్థాపించిన ప్రముఖమైన జాతీయ వ్యవస్థ ఈ క్రింది వానిలో ఏది?
1) ఆసియాటిక్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కల్‌కటా
3) బ్రిటిష్ ఇండియా అసోసియేషన్
4) బెంగాల్- బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్

69. ఈ క్రింది వానిలో షడ్- దర్శనాలలో (ఆరు ప్రాచీన భారత సాంప్రదాయక తాత్విక భావనా వ్యవస్థలు) భాగం కానిది ఏది?
1) సాంఖ్య 2) యోగ
3) స్మృతి 4) న్యాయ

70. హరప్పా నాగరికత వర్ధిల్లిన హరప్పా నగరము ఏ నది ఒడ్డున ఉంది?
1) జీలం 2) చీనాబ్
3) సింధు 4) రావి

71. బ్రిటిష్ ప్రభుత్వం1945 నవంబరులో ఇండియన్ నేషనల్ ఆర్మీ ఖైదీలను ఢిల్లీలోని ఎర్ర కోటలో ప్రథమ విచారణను జరిపింది. ఈవిచారణలో బోనెక్కినవారు ఈ క్రింది వానిలో ఎవరు?
1) పి.కె. సెహగల్ 2) షానవాజ్ ఖాన్
3) గురుబక్ష్ సింగ్ ధిల్లాన్ 4) రాస్ బిహారీ బోస్

72. జైన మతం వర్ధిల్లిన అనేక కేంద్రాలలో ఏకేంద్రం క్రీ.శ. ఒకటవ, రెండవ శతాబ్దాలలో వజ్రముని ఆధ్వర్యంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా అభివృద్ధి చెందింది?
1) కౌశాలి 2) రాజగృహం
3) వైశాలి 4) ఉజ్జయిని

73. భారతదేశపు రాజధానిని కలకత్తానుండి ఢిల్లీకి మార్చేందుకు ప్రతిపాదించిన గవర్నర్ జనరల్
1) రెండవ హార్డింగ్ ప్రభువు 2) కర్జన్ ప్రభువు
3) డఫరిన్ ప్రభువు 4) లాన్స్‌డౌన్

74. 15 ఆగస్టు, 1947 నాడు భారత దేశంలో విలీనం కావడానికి నిరాకరించిన మూడు సంస్థానాల పాలకులు ఆయా సంస్థానాల మెజారిటీ ప్రజల మతవిశ్వాసానికి భిన్నమైన మతవిశ్వాసమునకు చెందినవారు. అందుకు భిన్నమైన సంస్థానం ఈ క్రింది వానిలో ఏదో కనుక్కోండి?
1) జునగడ్ 2) కాశ్మీర్
3) భోపాల్ 4) హైదరాబాద్

75. గోల్కొండ కుతుబ్ షాహీ వంశపు రాజులలో కడపటి రాజు ఎవరు?
1) అబ్దుల్లా కుతుబ్ షా 2) ఇబ్రహీం కుతుబ్ షా
3) అబుల్ హసన్ తానీషా 4) మహమ్మద్ కులీ కుతుబ్‌షా

76. భిన్నమైనదేదో కనుక్కోండి :
1) సాళువ 2) సంగమ
3) తుళువ 4) విష్ణుకుండిన్

77. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో ఏర్పడిన ఇంటరిమ్ ప్రభుత్వంలో గృహమంత్రిగా పనిచేసినదెవరు?
1) మహమ్మద్ అలి జిన్నా 2) సర్దార్ వల్లభభాయ్ పటేల్
3) లియాకత్ అలి ఖాన్ 4) కామరాజ్ నాడార్

78. ఆంధ్రాలో ఎవరి నాయకత్వంలో 'హోం రూల్' ఉద్యమ శాఖలు ప్రారంభించబడ్డాయి ?
1) కొండా వెంకటప్పయ్య
2) కొంపెల్లె కృష్ణారావు
3) కాకాని వెంకటరత్నం
4) గాడిచర్ల హరిసర్వోత్తమ రావు

79. 1891లో క్రింది ఏ కాంగ్రెస్ సమావేశంలో తెలుగువాడైన ఆనందాచార్లు అధ్యక్షత వహించాడు ?
1) నాగపూర్ సమావేశం 2) కాకినాడ సమావేశం
3) మీరత్ సమావేశం 4) లక్నో సమావేశం

80. 1798లో వెల్లస్లీ ప్రభువు ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతిని అంగీకరించిన ప్రథమ హైదరాబాద్ నిజాము
1) ఉస్మాన్ అలి ఖాన్ 2) నిజాం అలి ఖాన్
3) నిజాం-ఉల్- ముల్క్ 4) ఇబ్రహీం కులీ కుతుబ్‌షా

81. ఎండిపోతూ నశించిపోతున్నదని చెప్పబడుతున్న సముద్రం ఈ క్రింది వానిలో ఏది ?
1) కాస్పియన్ సముద్రం 2) ఎర్ర సముద్రం (రెడ్ సీ)
3) డెడ్ సముద్రం (డెడ్ సీ) 4) సౌత్ చైనా సముద్రం

82. ఐక్య రాజ్య సమితి పర్యావరణ పథకం నివేదిక దృష్ట్యా "ఏషియన్ బ్రౌన్ క్లౌడ్" ఏర్పడటంలో ఏ ఏ దేశాల బాధ్యత ఎంతెంత ఉందో నిర్ధారించేందుకు భారత ప్రభుత్వం ఒక

అధ్యాయనానికి శ్రీకారం చుట్టింది. ఏషియన్ బ్రౌన్ క్లౌడ్ ఎక్కడ గమనించబడింది ?

1) దక్షిణ ఏషియాపై

2) ఆగ్నేయ ఏషియాపై

3) భారత దక్షిణ ద్వీపకల్పం పై

4) సెంట్రల్ ఏషియా ప్రాంతంపై

83. కేంద్ర ప్రభుత్వం వన్యమృగ సంరక్షణ కేంద్రంగా ప్రకటించిన కంబాల కొండ రిజర్వ్ ఫారెస్ట్ ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కడ ఉంది ?

1) విశాఖపట్నం జిల్లాలో 2) ఖమ్మం జిల్లాలో

3) వరంగల్ జిల్లాలో 4) అదిలాబాద్ జిల్లాలో

84. 1945 నుంచి పెద్ద సంఖ్యలో నావలు, విమానాలు గుర్తులు కూడా లేని విధంగా విచిత్రంగా మాయమయిపోతున్న పశ్చిమ అట్లాంటిక్ మహాసముద్రంలోని ప్రదేశం ఈ క్రింది వానిలో ఏది ?

1) బెరింగ్ స్ట్రెయిట్స్ 2) బెర్ముడా ట్రయాంగిల్

3) కానరీ పామ్స్ 4) సాన్ మిగ్వెల్ బే

85. పామిర్ పీఠభూమికి సింధు నదికి మధ్య విస్తరించి ఉన్న పర్వత శ్రేణి

1) దవళగిరి 2) నంగాపర్బత్

3) పూర్వాంచల్ 4) కారాకోరమ్

86. ఈ క్రింది వానిని జతపరుచుము :

| **గడ్డి భూములు** | **ఖండాలు** |
|---|---|
| A. స్టెప్పీలు | i. ఉత్తర అమెరికా |
| B. ప్రయరీలు | ii. దక్షిణ అమెరికా |
| C. పంపాలు | iii. ఐరోపా, ఆసియా |
| D. సవనాలు | iv. ఆఫ్రికా |
| | v. ఆస్ట్రేలియా |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| 1) | i | ii | v | iv |
| 2) | v | iii | i | ii |
| 3) | iii | ii | i | iv |
| 4) | v | iv | iii | ii |

87. ఈ క్రింది ఏ దేశం అతి ఎక్కువ దేశాలతో సరిహద్దును కలిగివుంది ?

1) రష్యా 2) ఫ్రాన్స్

3) కెన్యా 4) జింబాబ్వే

88. ఈ క్రింది గ్రహాలలో దేనికి భారతీయ నామము 'యముడు' అని ఉంది?

1) యురేనస్ 2) ఫ్లూటో

3) శని 4) నెప్ట్యూన్

89. ఈ క్రింది నగరాలను వాటి జనాభా ఆధారంగా అవరోహణ క్రమంలో పేర్చండి :

A. బెంగుళూరు B. అహమ్మదాబాదు

C. కాన్పూరు D. ఢిల్లీ

E. కోల్‌కటా

1) EADBC 2) DECAB

3) EDABC 4) EDACB

90. నశింపుకు గురవుతున్నట్లు భావించబడుతున్న గ్రేట్ ఇండియన్ హార్న్‌బిల్ పక్షి ఈ క్రింది వానిలో ఏ రాష్ట్రపక్షిగా ఉంది ?

1) మేఘాలయ 2) అరు

3) నాగాలాండ్ 4) మణిపుర్

91. పైరోడాక్సిన్ అంటే ఏమిటి ?

1) విటమిన్ A 2) విటమిన్ C

3)విటమిన్ $B_6$ 4)విటమిన్ $B_2$

92. అంటు కుపోని వంటగిన్నెలను దేనితో పూత పూస్తారు ?

1) గ్రాఫైట్ 2) సిలికాన్

3) గాజు 4) టెఫ్లాన్

93. ప్రపంచం అంతటా రక్తం పీల్చి బ్రతికే దోమలు ఈ క్రింది వానిలో ఏవి?

1) క్యూలెక్స్ మరియు అనాఫెలిస్

2) అనాఫెలిస్ మరియు ఏడిస్

3) ఏడిస్ మరియు క్యూలెక్స్

4) క్యూలెక్స్, అనాఫెలిస్ మరియు ఏడిస్

94. ఈ క్రింది జీవులలో పుట్టుచెవిటి జీవులు ఏవి ?

1) పాములు 2) తొండలు

3) చిలకలు 4) చీమలు

95. సయామీ కవలల వేలి ముద్రలు

1) ఒకేలా ఉంటాయి

2) ఒకేలా ఉండవు

3) తరచుగా ఒకేలా ఉంటాయి

4) తక్కువ తరచుగా ఒకేలా ఉంటాయి

96. ఆహారంలో మాంసం, క్రొవ్వు ఎక్కువగానూ, పండ్లూ, కూరగాయలు తక్కువగానూ తీసుకుంటున్నప్పటికి ప్రపంచంలో మిగతా ప్రజలలాగా గుండెపోటులాంటి గుండెజబ్బులకు గురికాని ప్రజలు ఈ క్రింది వారిలో ఎవరు ?

1) ఎస్కిమోలు 2) పిగ్మీలు

3) నాగాలు 4) టార్టారులు

97. ఈ క్రింది వానిలో అంటుజాడ్యం ఏది ?

1) గురక 2) పళ్ళుకొరుకుడు

3) ఆవలింపు 4) వాంతి

98. మనం ఒక టేబుల్ ఫ్యాన్‌ను 50rpm వేగంతో తిరిగేట్టు చేసి దాన్ని విద్యుత్ దీపం క్రింద పెడితే ఎలా కనిపిస్తుందంటే

1) నిశ్చలంగా ఉన్నట్లు

2) చిన్నగా ముందుకు తిరుగుతున్నట్లు

3) చిన్నగా వెనక్కి తిరుగుతున్నట్లు

4) చిన్నగా వెనక్కి ముందుకు తిరుగుతున్నట్లు

99. విమానాల్లో బ్లాక్ బాక్సు ఎక్కడ బిగించబడివుంటుంది?

1) కాక్‌పిట్‌లో 2) తోకభాగంలో

3) ఎడమ రెక్కలో 4) కుడి రెక్కలో

100. బంగారానికి సంబంధించిన ఈ క్రింది వ్యాఖ్యాలలో వాస్తవం కానివి ఏవి ?

a. అది ఒక మెత్తని లోహం.

b. అది ఇనుముకన్నా 2 1/2 రెట్లు సాంద్రత గలిగిన అతి సాంద్రత గల లోహం.

c. స్వచ్ఛమైన బంగారముతో ఆభరణాలు చేయటం సాధ్యం కాదు.

d. బంగారముపై తేలికగా గీతలు పడవు.

e. 18 కారట్ల బంగారంలో రాగి 25 శాతం ఉంటుంది.

f. ఒక కారటు 100/24 శాతం కు సమానం.

1) b, d, c 2) a, c, d

3) d, e, f 4) c మరియు d మాత్రము

101. ఉప్పుడు బియ్యంలో ఉప్పించడమువల్ల పోషక విలువలు

1) పెరుగుతాయి

2. తరుగుతాయి

3) పెరుగునూ పెరగవు, తరగనూ తరగవు

4) పెరగనూవచ్చు, తరగనూవచ్చు

102. బులెట్‌ప్రూఫ్ జాకెట్లు ఏబట్టతో తయారు చేస్తారంటే

1) సిలికాన్ నైట్రేట్ మరియు జనపనార

2) మందంగా మిశ్రమం చేసిన ప్రత్తి నూలు, జనపనార

3) నైలాన్ 4) రాగి మరియు ఉక్కు తీగలు

103. చలికాలంలో చెట్లు ఆకులను ఎందుకు రాలుస్తాయి ?

1) వేడిని నిలుపుకోవటానికి

2) వేసవి పెరుగుదలకు ముందు విశ్రాంతికిగాను

3) నీటిని నిలువ చేసుకునేందుకు

4) పశువులు తినటానికి వీలులేకుండా తప్పించుకునేందుకు

104. కంప్యూటర్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే ఒక అంశం దాని యొక్క

1) బాండ్ విడ్త్ 2) డేటా విడ్త్

3) లాన్ విడ్త్ 4) కామ్ విడ్త్

105. AB గ్రూపు రక్తం గల ఒక వ్యక్తి ప్రమాదానికి గురైనాడు. అతనికి రక్తం ఎక్కించాలి. ఈ క్రింది వారిలో ఎవరి రక్తం అతనికి దానం చేయవచ్చు?

| **సంబంధం** | **రక్తం గ్రూపు** |
|---|---|
| a. భార్య | A |
| b. కుమారుడు | AB |
| c. స్నేహితుడు | O |
| d. కూతురు | B |

1) b మాత్రమే (కొడుకు)

2) b మరియు d (కొడుకు మరియు కూతురు)

3) a, b మరియు d (భార్య, కొడుకు మరియు కూతురు)

4) a, b, c మరియు d (భార్య, కొడుకు, స్నేహితుడు మరియు కూతురు)

106. క్రింది ఏ వాతావరణ పరిస్థితుల్లో విత్తనాలను మంచిగా నిలువచేయవచ్చును ?

1) చల్లని, పొడి పరిస్థితుల్లో 2) చల్లని, తడి పరిస్థితుల్లో

3) వెచ్చని వేడి పరిస్థితుల్లో 4) వెచ్చని తడి పరిస్థితుల్లో

107. ఒక వర్ణ అంధత్వము గల (కలర్ బ్లైండ్) పురుషుడు సాధారణ దృష్టి గల స్త్రీని వివాహమాడితే, ఆమె తల్లిదండ్రులు కూడా సాధారణ దృష్టి కలిగినవారే అయితే, వారి సంతానంలో ఏ మేరకు వర్ణ అంధత్వము గల పిల్లలు పుట్టే అవకాశం ఉంటుంది?

1) సున్నా శాతం 2) 25 శాతం

3) 50 శాతం 4 ) 100 శాతం

108. మనం ఇచ్చే ఆజ్ఞలను పాలించటానికి కంప్యూటర్లకు టైం యూనిట్లు నిర్ణయించాం. ఈ టైం యూనిట్లలో కనిష్టమైన యూనిట్ ఏది ?

1) నానోసెకండ్ 2) మైక్రోసెకండ్

3) పికోసెకండ్ 4) సెకండ్

109. గ్రుడ్డు పంపు నీటిలో మునుగుతుంది. కాని ఉప్పు సంతృప్త ద్రావణంలో తేలుతుంది. ఎందుకంటే

1) ద్రావణంలోని ఉప్పును పీల్చుకుని గ్రుడ్డు పెరుగుతుంది

2) ఆల్బ్యుమిన్ ఉప్పులో కరిగిపోయి గ్రుడ్డు తేలికవుతుంది

3) గ్రుడ్డు సాంద్రత కంటే ఉప్పు ద్రావణం సాంద్రత ఎక్కువ

4) పంపు నీటి సర్‌ఫేస్ టెన్షన్ ఎక్కువ ఉంటుంది

110. ద్రవ్యంలోనూ, సైజులోనూ, సాంద్రతలోనూ భూమిలాగే ఉండే గ్రహం ఈ క్రింది వానిలో ఏది ?

1) అంగారకుడు 2) శుక్రుడు

3) బుధుడు 4) యూరానస్

111. పద్దు లేదా తట్టు జబ్బును నిరోధించ గల శక్తి గలవారు ఈ క్రింది వారిలో ఎవరు ?

1) ఒక సంవత్సరం వయసు పిల్లలు

2) ఏడు నెలలు మరియు ఒక సంవత్సరం మధ్య వయస్సు గల పిల్లలు

3) రెండు సంవత్సరాల వయస్సు పైబడ్డ పిల్లలు

4) ఆరు నెలలలోపు వయసు గల పిల్లలు

112. అమోనియా ఏవేని కలిసిన మిశ్రమం ?

1) నత్రజని మరియు ఉదజని

2) ఉదజని మరియు ఆక్సిజన్

3) నత్రజని మరియు ఆక్సిజన్

4) నత్రజని మరియు సోడియం హైడ్రాక్సైడ్

113. విటమిన్ K ఎందులో లభిస్తుంది ?

1) షార్క్ లివర్ ఆయిల్

2) పాలు, గింజలు

3) కూరగాయలు, టమాటాలు, కారట్లు

4) పిక్కలు, గ్రుడ్లు, కాలేయం

114. విద్యుత్ బల్బులు, కంటి అద్దాలు తయారీలో ఉపయోగించే గాజు ఈ క్రింది వానిలో ఏది ?

1) హార్డ్ గ్లాస్ 2) ఫ్లింట్ గ్లాస్

3) లైట్ గ్లాస్ 4) పైరెక్స్ గ్లాస్

115. భిన్నమైనదేదో కనుక్కోండి :

1) కామెర్లు 2) టైఫాయిడ్

3) క్షయ 4) న్యూమోనియా

116. భారత గడ్డపై ప్రప్రథమంగా అడుగిడిన యూరోపియన్లు

1) ఫ్రెంచివారు 2) డచ్చివారు

3) పోర్చుగీసువారు 4) ఆంగ్లేయులు

117. ఈ క్రింది వారిని చారిత్రక కాలక్రమానుసారంగా పేర్కొనండి :

a. దక్కను బహమనీలు b. కొండవీటి రెడ్లు

c. వరంగల్లు కాకతీయులు d. విజయనగర రాయలు

e. ఒరిస్సా గజపతులు

1) c, b, a, d, e 2) b, a , c, e, d

3) d, c, b, a, e 4) c, b, d, a, e

118. క్రీ.శ. 1565 లో విజయనగర సామ్రాజ్య వైభవ పతనానికి దారి తీసిన రాక్షసి - తంగడి యుద్ధంలో పోరాడిన ఇరు పక్షాలు ఈ క్రింది వానిలో ఏవి ?

1) రామరాయలు మరియు బీరారు ఇమద్‌షాహీలు

2) బీజాపూర్ అదిల్‌షాహీలు మరియు రామరాయలు

3) వీరనరసింహుడు మరియు అహమ్మద్‌నగర్ నిజాంషాహీలు

4) రామరాయులు మరియు అహమ్మద్‌నగర్ నిజాం షా

119. కాకతీయుల కాలంలో ప్రసిద్ధుడైన కవి కేతన సంస్కృతంలోని ఏ గ్రంథాన్ని తెనిగించి 'అభినవ దండి' అనే బిరుదును పొందాడంటే

1) ప్రతాపరుద్ర యశోభూషణమ్ 2) దశకుమార చరిత్రమ్

3) నీతిశాస్త్ర ముక్తావళి 4) పండితారాధ్య చరిత్రమ్

120. గౌతమ బుద్ధుడు ఎక్కడ పరమపదించాడు?

1) కుశినగరం 2) కపిలవస్తు

3) సారనాథ్ 4) గయ

121. అనుకోకుండా ఎదురయ్యే ఖర్చులు, అదనపు ఖర్చులు, అధిక ఖర్చులు కొరకు ప్రభుత్వం తరవాత అనుమతి పొందే పరిషత్తుపై ఏ ఆదాయాధారం నుండి డబ్బును డ్రా చేస్తుంది?

1) భారత సంచిత నిధి 2) భారత ప్రభుత్వ ఖాతా

3) భారతీయ రిజర్వ్ బ్యాంకు 4) భారత ఆగంతుక నిధి

122. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులకు సంబంధించిన ఈ క్రింది వ్యాఖ్యలలో వాస్తవమైనది ఏది ?

1) వారు రాష్ట్రపతిచే నియమించబడి ఆయన చేతనే తొలగించబడతారు.

2) వారు గవర్నర్‌చే నియమించబడి ఆయన చేతనే తొలగించబడతారు.

3) వారు రాష్ట్రపతిచే నియమించబడి గవర్నర్‌చేత తొలగించబడతారు.

4) వారు గవర్నర్‌చే నియమించబడి రాష్ట్రపతిచేత మాత్రమే తొలగించబడగలరు.

123. ఈ క్రింది వారి దృష్ట్యా భారత ప్రధాన మంత్రుల అధికార క్రమానుగత శ్రేణి ఈ క్రింది వానిలో ఏది?

a. ఇందిరాగాంధీ b. రాజీవ్‌గాంధీ

c. చరణ్‌గాంధీ d. మొరార్జీ దేశాయ్

e. చంద్రశేఖర్ f. గుల్జారీ లాల్ నందా

1) f, a, d, c, b, e 2) f, d, b, e, a, c

3) f, b, d, e, c, a 4) d, a, b, c, f, e

124. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం, 1956 ద్వారా దేశాన్ని ఐదు జోన్లుగా విభజించి జోనల్ కౌన్సిళ్ళు ఏర్పాటు చేయబడ్డాయి. సిక్కిం ఏ జోన్‌లో చేర్చబడింది ?

1) సెంట్రల్ జోన్ 2) నార్దర్న్ జోన్

3) ఈస్టర్న్ జోన్ 4) వెస్టర్న్ జోన్

125. భారత ప్రభుత్వం 1955లో అధికార భాషా సంఘాన్ని నియమించింది. దాని అధ్యక్షులెవరు ?

1) బి.జి. ఖేర్ 2) గోపాలస్వామి అయ్యంగార్

3) డాక్టర్ జకీర్ హుస్సేన్ 4) ఫజల్ అలి

126. జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా పథకం మరియు గ్రామీణ భూవసతి లేనివారి ఉపాధి గ్యారంటీ పథకములను ఎప్పుడు ప్రారంభించారు ?

1) ఐదవ ప్రణాళికా కాలంలో

2) ఆరవ ప్రణాళికా కాలంలో

3) ఏడవ ప్రణాళికా కాలంలో

4) తొమ్మిదవ ప్రణాళికా కాలంలో

127. స్థానిక స్వపరిపాలనా సంస్థలకు, వాటికి సంబంధించిన 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు అన్వయించబడని రాష్ట్రాలు

1) గోవా, జమ్మూ మరియు కాశ్మీర్, పాండిచ్చేరి

2) ఢిల్లీ, గోవా, మిజోరామ్, మేఘాలయ

3) మేఘాలయ, ఢిల్లీ, నాగాలాండ్

4) సిక్కిమ్, అస్సామ్, మిజోరమ్

128. చిన్న తరహా పరిశ్రమలలో ప్రస్తుతం ఉన్న పెట్టుబడి పరిమితి ఎంత?

1) 20 లక్షలు 2) 60 లక్షలు

3) 100 లక్షలు 4) 300 లక్షలు

129. నూరు శాతం విదేశీ పెట్టుబడుల్ని అనుమతించేది

1) ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోన్లు 2) స్పెషల్ ఎకనామిక్ జోన్లు

3) పారిశ్రామిక ప్రాంతాలు 4) పారిశ్రామిక వాడలు

130. కేంద్ర ప్రభుత్వం చేత విధించబడి, వసూలు చేయబడి రాష్ట్రాలకు ఇవ్వబడే పన్ను ఈ క్రింది వానిలో ఏది?

1) ఎగుమతి - దిగుమతి సుంకాలు

2) స్టాంపు డ్యూటీ

3) ఆదాయపు పన్ను

4) రైలు చార్జీలపై విధించే పన్ను

131. ఈ మధ్యనే వెలువడిన భారత సుప్రీం కోర్టు తీర్పుననుసరించి ఈ క్రింది వస్తువులలో ఏది ఆహార పదార్థం క్రిందకి రాదని

పేర్కొంటూ నిత్యావసర వస్తువుల జాబితానుండి తొలగించబడింది ?

1) వంటనూనె 2) తేయాకు
3) కాఫీ 4) మినరల్ వాటర్

132. బ్రిటిష్ యువరాజు చార్లెస్ నవంబరు 5, 2003న ముంబయి నడి బొడ్డున ఉన్న ఆసియాలోకెల్ల అతిపెద్దదైన మురికి వాడ ధారవీని మేగసేసే అవార్డు గ్రహీత, జాతీయ మురికివాడల నివాసుల సమాఖ్య అధ్యక్షుడు అయిన వ్యక్తితో కలిసి సందర్శించాడు. ఆయన ఈ క్రింది వారిలో ఎవరు ?

1) కె. అనంత స్వామి 2) అనూ నంబియార్
3) థానూ బూటియా 4) జోఖిమ్ అర్పుతం

133. ఇంతవరకు ముందు 12 సార్లు ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయబడిన కేథరిన్ హెప్‌బర్న్ రికార్డును లంఘించి అదే అవార్డుకు 13 సార్లు నామినేట్ చేయబడి ఈ మధ్యనే అమెరికన్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఇచ్చే 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు 2003'ను గెల్చుకున్న హాలీవుడ్ నటీమణి ఈ క్రింది వారిలో ఎవరు ?

1) మెరిల్ స్ట్రీప్ 2) జోన్ క్రాఫర్డ్
3) రోసలిండ్ రస్సెల్ 4) బెట్టీ డేవిస్

134. దక్షిణ ఆఫ్రికా నవలా రచయిత జె.యమ్ కోయట్జి 2003 నోబెల్ సాహిత్య పురస్కారాన్ని పొందాడు. ఈ క్రింది వానిలో ఆయన రచన కానిది ఏది?

1) లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ ది మైఖెల్ కె.
2) వెయిటింగ్ ఫర్ ది బార్బేరియన్స్
3) డిస్‌గ్రేస్
4) ద నేపియర్ స్ట్రేయిట్స్

135. అక్టోబర్ 15, 2003న చైనా మానవసహిత రోదసీ నౌకను విజయవంతంగా ప్రయోగించింది. ఈ సంఘటనకు సంబంధించి ఈ క్రింది వానిలో వాస్తవాలు కానివి ఏవి ?

a.దాని రహస్య నామము ప్రాజెక్ట్ 920.
b. ఈ పథకం పై ఇప్పటివరకూ చైనా 2.2 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది
c. ఈ రోదసీ నౌక పేరు షెన్‌జో – 5.
d. ఈ ప్రయోగంతో చైనా ప్రపంచంలో మానవ సహిత రోదసీ నౌకలను ప్రయోగించిన దేశాలలో ఐదవ దేశమైంది.
e. ఈ నౌకలో ప్రయాణించిన యాంగ్ లీవీ ఇప్పటి వరకూ జరిగిన 241 మానవ సహిత రోదసీ యాత్రలలో పాల్గొన్న యాత్రికులలో 431వ వ్యక్తి అయ్యాడు.
f. దీని ద్విదశా ప్రయోగ పరికరం పేరు చాంగ్ జెంగ్ - 2F

1) b, f 2) a, d
3) c, f 4) d, e

136. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో లూసియానా రాష్ట్ర గవర్నర్ పదవికి పోటీ చేసిన బాబీ జిందల్ అనే అమెరికా–భారతీయుడు 48 శాతం ఓట్లు పొంది 52 శాతం ఓట్లు సంపాదించిన వారి చేతిలో ఓడిపోయాడు. ముఖాముఖి జరిగిన పోటీలో అతన్ని ఓడించి డెమొక్రాట్లనుండి లూసియానా రాష్ట్రానికి ప్రథమ మహిళా గవర్నర్‌గా ఎన్నికైనది ఎవరు?

1) మార్గరెట్ సింప్సన్
2) మేరీ మారొలాక్స్ స్మిత్
3) కాథలీన్ బాబినియాక్స్ బ్లాంకో
4) జెండా రాఫేల్

137. పర్యావరణ కాలుష్యకారకమైన ఓడల విధ్వంసక కేంద్రం అలాంగ్ పై గ్రీన్‌పీస్ ఇండియా నెరపుతున్న ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గ్రీన్‌పీస్ గ్రూపుకు చెందిన పర్యావరణ పరిరక్షక నౌక రెయిన్‌బో వారియర్ ఈ మధ్యనే ముంబయి రేవుకు చేరింది. రెయిన్‌బో వారియర్‌కు సంబంధించి ఈ క్రింది వానిలో వాస్తవాలు కానివి ఏవి ?

a. ఈ నౌక ముఖ్యాధికారి లెస్లీ సిమ్‌కిస్.
b. దాని వైద్యాధికారి మోరిట్జ్ కులోటిన్ బ్రారియర్.
c. ఈ నౌక అసలైన రెయిన్‌బో వారియర్ కాదు.
d. ఇంతకు ముందు ఈ నావ డిసెంబర్ 1999లో ముంబయి రేవులో కొంత కాలం ఉంది.
e. అసలు రెయిన్‌బో వారియర్‌ను 1985లో ఫ్రెంచి ఏజెంట్లు ముంచేశారు.
f. రెయిన్‌బో వారియర్ పూర్వ నామం గ్రాంపో ప్లైజర్

1) a, d, f 2) b, e, d 3) a, b, c, 4) a, b, ,f

138. జాషువా ఫౌండేషన్‌వారి ప్రతిష్టాత్మకమైన 'జాషువా సాహిత్య పురస్కారం' 16 డిసెంబర్, 2003 న బోయి భీమన్నకు ప్రదానం చేయబడింది. ఈ పురస్కారాన్ని ఇంతకు ముందు పొందిన తెలుగు కవి ఈ క్రింది వారిలో ఎవరు ?

1) డాక్టర్ సి. నారాయణ రెడ్డి
2) నగ్నముని
3) కె. శివారెడ్డి
4) పై ఎవరూ పొందలేదు

139. డిసెంబర్ 7, 2003న సింగపూర్‌లో వైభవంగా జరిగిన ప్రతిష్టాత్మక మైన 'ఆసియా టెలివిజన్ అవార్డు – 2003' ప్రదానోత్సవంలో కరణ్ థాపర్ అత్యుత్తమ కరంట్ ఎఫైర్స్ కార్యక్రమ నిర్వాహక పురస్కారాన్ని గెల్చుకున్నాడు. ఆయన ఏ కార్యక్రమంలో / ఏ ఎపిసోడును నిర్వహించినందుకు ఈ పురస్కారం పొందాడు ?

1) కోర్టు మార్షల్/ పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఖుర్షీద్ కసూరీతో ఇంటర్వ్యూ
2) స్పాట్‌లైట్/ వ్లాదిమిర్ పుతిన్‌తో ఇంటర్వ్యూ
3) ఫేస్ టు ఫేస్ / రాధా, రాజా కౌసల్యారెడ్డిలతో ఇంటర్వ్యూ
4) పాయింట్ బ్లాంక్/ కథక్ నృత్యాంగన సోనాల్ మాన్‌సింగ్‌తో ఇంటర్వ్యూ

140. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి బ్రహ్మోస్ పేరును ఏవేవి గ్రహించి రూపొందించారంటే

1) భారత పురాణేతిహాసాలలోని సృష్టికర్త బ్రహ్మ మరియు బైబిల్ ప్రవక్త మోసెస్
2) భారత దేశపు బ్రహ్మపుత్ర, రష్యాలోని మోస్క్వా నదులు

3) భారతీయుల దైవం బ్రహ్మ, రష్యా నది మోస్కో

4) బ్రహ్మపుత్రా నది మరియు బైబిల్ ప్రవక్త మోసెస్

141. బాలీవుడ్ నటుడు దేవ్ ఆనంద్ 2003 దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి ఈ మధ్యనే ఎన్నుకోబడినాడు. అతని చివరిది, విపరీతంగా దెబ్బతిన్న చిత్రం ఈ క్రింది వానిలో ఏది ?

1) లవ్ ఇన్ టైమ్స్ స్క్వేర్ 2) బ్యూటీ క్వీన్

3) రాక్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ 4) నందిని

142. ప్రతిపాదనలో ఉన్న యూరోపియన్ యూనియన్ రాజ్యాంగానికి పీఠిక రాసింది ఎవరు ?

1) కార్డినల్ దుబోయ్ 2) జాక్స్ షిరాక్

3) మారిస్ డ్రువాన్ 4) వాలెరి గిస్కార్డ్ ఎస్టేయింగ్

143. ఈ క్రింద పేర్కొన్న దేశాల సమూహాలలో 1360 కి.మీ. పొడవైన మోర్చ్–బగాన్–మా సాట్ రహదారి నిర్మాణం/అభివృద్ధి చేసేందుకు 2004 ప్రారంభంలో పని ప్రారంభిచాలని నిర్ణయం గైకొన్న దేశాల సమూహం ఏది ?

1) చైనా, భూతాన్, ఇండియా

2) ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్

3) మయన్మార్, కాంబోడియా, ఇండియా

4) ఇండియా, చైనా, మయన్మార్

144. '2003 సంవత్సరపు వ్యక్తి'గా టైమ్ మ్యాగజైన్ ఎవరిని ఈ మధ్య ఎంపిక చేసింది ?

1) అమెరికా సైనికుడు

2) గూగుల్ గైస్

3) జియాంగ్ యాన్‌సింగ్ (సార్స్ గురించి ముందుగానే అప్రమత్తం చేసిన చైనీయుడు)

4) డీక్ గ్రానో

145. ఈ క్రింది వారిలో ఎవరిని యూనిసెఫ్ రిపోర్ట్ 'ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ చిల్డ్రన్ : 2004' అనుసరణీయులుగా పేర్కొని రిపోర్ట్ కవరు పేజీపై ఛాయా చిత్రంగా ముద్రించి డిసెంబరు 11, 2003న న్యూఢిల్లీలో విడుదల చేసింది?

1) లలిత కుమారి 2) శ్యామలా బెన్

3) మారియా కాలివిస్ 4) నందితా దాస్

146. ఫ్రాన్స్‌లో ఘనత వహించిన నిఘంటుకారుల సంఘం 'ది అకాడమీ ఫ్రాంసే'. డిసెంబర్ 11, 2003న ఫ్రెంచి మాజీ అధ్యక్షుడు వాలెరీ గిస్కార్డ్ డి ఎస్టేయింగ్‌ను 'ఇమోర్టల్'గా చేసింది. అకాడమీ ఫ్రాంసేకు సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలలో వాస్తవం కానివి ఏవి ?

a. అది క్రీ.శ. 1635 లో స్థాపించబడింది.

b. దానిని స్థాపించింది కార్డినల్ రిచ్‌లూ.

c. దానిని స్థాపించింది పదమూడవ లూయీ చక్రవర్తి.

d. అది ఫ్రెంచి భాషను ఇంగ్లీషు బారిన పడకుండా రక్షిస్తుంది.

e. తాజాగా అది 'ఇ–మెయిల్' అనే మాటను ఫ్రెంచిలో 'ఫీ–మెయిల్' అని నిర్ధారించింది ఈ మధ్య.

f. దీని సభ్యుల వయస్సు సరాసరి 70 సంవత్సరాలపైనే.

g. దీనిలోని సభ్యులు 'ఇమోర్టల్స్' అని పిలువబడతారు.

h. ఫ్రెంచి గయానా కవి – అధ్యక్షుడు గూడా అయిన కీ.శే. లియోపాల్డ్ సెడార్ సెంఘోర్ స్థానంలో డి ఎస్టేయింగ్‌ను సభ్యునిగా నియమించింది.

1) a, c, d 2) c, e, h

3) a, f, h 4) b, f, g

147. డిసెంబరు 10, 2003న జెనీవాలో జరిగిన ఇన్ఫర్మేషన్ సొసైటీ ప్రపంచ శిఖరాగ్ర సమావేశంలో ప్రదానం చేయబడిన సైబర్ ఆస్కార్ పురస్కారాన్ని పొందనివారు ఈ క్రింది వారిలో ఎవరు ?

1) మార్షియా డిటోని 2) అన్సబర్ట్ స్గురుమో

3) అనంద్ పార్థసారథి 4) మువానాంచి వికి హైయి

148. ప్రపంచంలోనే ప్రప్రథమంగా జనరంజకమైన నెట్ www.kazam.com నుంచి 2.99 డాలర్లు చెల్లించి డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా ఈ మధ్యనే విడుదల చేయబడ్డ బాలీవుడ్ చిత్రం ఈ క్రింది వానిలో ఏది ?

1) కల్ హో న హో

2) సుపారి

3) ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్

4) ఫైర్

149. 31 సంవత్సరాలు జాతికి మహోన్నతమైన సేవలనందించిన పేట్యా తరగతికి చెందిన యుద్ధనౌకలలో చివరిది అయిన INS అంజదీప్‌ను డిసెంబర్ 13, 2003న విశాఖపట్నం నౌకాదళ కేంద్రంలో ఒక ఉత్సవ కార్యక్రమంగా డికమిషన్ చేశారు. దాని చివరి కమాండింగ్ అధికారి ఎవరు ?

1) సిద్ధార్థ పండా 2) ఒ.పి. బన్సల్

3) ఆర్.కె. శర్మ 4) గౌతమ్ పట్నాయక్

150. 70 దేశాలనుండి వచ్చిన 30 లక్షల భక్తులతో మక్కాలోని హజ్ తర్వాత అతి పెద్దదైన 'బిశ్వ ఇస్తేమా' గా పిలువబడే ప్రపంచ ముస్లిం సమావేశం 2003 డిసెంబర్‌లో ఎక్కడ జరిగింది ?

1) బంగ్లాదేశ్‌లోని టోంగిలో

2) మలేసియాలోని కౌలాలంపూరులో

3) ఇండోనేషియాలోని జకార్తాలో

4) జావాలో

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 1 | 2) 2 | 3) 3 | 4) 3 | 5) 4 | 6) 2 | 7) 1 | 8) 1 | 9) 2 | 10) 1 |
| 11) 4 | 12) 1 | 13) 3 | 14) 4 | 15) 1 | 16) 3 | 17) 2 | 18) 3 | 19) 2 | 20) 4 |
| 21) 1 | 22) 2 | 23) 3 | 24) 1 | 25) 4 | 26) 2 | 27) 3 | 28) 2 | 29) 4 | 30) ? |
| 31) 1 | 32) 4 | 33) 1 | 34) 1 | 35) 2 | 36) 1 | 37) 3 | 38) 2 | 39) 4 | 40) 4 |
| 41) 4 | 42) 3 | 43) 3 | 44) 3 | 45) 3 | 46) 4 | 47) 3 | 48) 2 | 49) 4 | 50) 3 |
| 51) 1 | 52) 4 | 53) 2 | 54) 4 | 55) 1 | 56) 4 | 57) 4 | 58) 1 | 59) 2 | 60) 3 |
| 61) 3 | 62) 4 | 63) 2 | 64) 3 | 65) 1 | 66) 4 | 67) 3 | 68) 2 | 69) 3 | 70) 4 |
| 71) 4 | 72) 3 | 73) 1 | 74) 3 | 75) 3 | 76) 4 | 77) 2 | 78) 4 | 79) 1 | 80) 2 |
| 81) 3 | 82) 1 | 83) 1 | 84) 2 | 85) 4 | 86) ? | 87) 1 | 88) 2 | 89) 3 | 90) 2 |
| 91) 3 | 92) 4 | 93) 4 | 94) 4 | 95) 2 | 96) 1 | 97) 3 | 98) 3 | 99) 2 | 100) 3 |
| 101) 3 | 102) 1 | 103) 3 | 104) 2 | 105) 4 | 106) 1 | 107) 1 | 108) 3 | 109) 3 | 110) 2 |
| 111) 4 | 112) 1 | 113) 4 | 114) 2 | 115) 1 | 116) 3 | 117) 4 | 118) 2 | 119) 2 | 120) 1 |
| 121) 4 | 122) 4 | 123) 1 | 124) 3 | 125) 1 | 126) 2 | 127) 3 | 128) 3 | 129) 2 | 130) 4 |
| 131) 2 | 132) 4 | 133) 4 | 134) 1 | 135) 2 | 136) 3 | 137) ? | 138) 4 | 139) 3 | 140) 2 |
| 141) 1 | 142) 4 | 143) 2 | 144) 1 | 145) 1 | 146) ? | 147) ? | 148) 2 | 149) 2 | 150) 1 |